క్లుప్తంగా

డాక్టరేట్ ప్రదానం


హిమానీ

నెల్లూరు (టౌన్): నగరపాలక సంస్థలో వార్డు విద్య, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న రాజారామ్ హిమానీకి డాక్టరేట్ లభించింది. స్టార్టప్ ఇండియా పాలసీ అండ్ ఉమెన్ యాంట్రప్రెనార్‌షిప్ డెవలప్‌మెంట్ అనే అంశంపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ కాత్యాయని పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ క్రమంలో ఆమెకు డాక్టరేట్‌ను పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రదానం చేసింది.

త్వరితగతిన ఉపాధి పనులు పూర్తి


మాట్లాడుతున్న గంగాభవానీ

నెల్లూరు(పొగతోట): ఉపాధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా పీడీ గంగా భవానీ ఆదేశించారు. నగరంలోని డ్వామా కార్యాలయంలో క్లస్టర్ ఏపీడీలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నిర్దేశించిన పనులు సకాలంలో పూర్తి కావడంలేదని అసహనం వ్యక్తం చేశారు. సిబ్బందితో పనులు చేయించుకోవడం చేతకాకపోతే మీరెందుకని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శ్రామికుల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్లాంటేషన్, పంట కుంటలు, ఇంకుడు గుంటల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆడిషనల్ పీడీ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల పట్టివేత



నెల్లూరు(బారకాసు): పశువులను రోడ్లపై వదిలితే, వాటిని గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ డాక్టర్ మదన్‌మోహన్ పేర్కొన్నారు. 16వ డివిజన్లోని రామ్‌జీనగర్‌లో 14 వీధి కుక్కలను పట్టుకొని ఏబీసీ సెంటర్‌కు శుక్రవారం తరలించారు. బాలాజీనగర్, బీవీనగర్ తదితర ప్రాంతాల్లో 75 కోతులను పట్టుకున్నారు. కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు సేవలు ఎనలేనివి



నెల్లూరు (టౌన్): నగరంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వరరావు సేవలు ఎనలేనివని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామారావు కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన వెంకటేశ్వరరావు దంపతులను అధ్యాపకులు శుక్రవారం సత్కరించారు.

కార్పొరేషన్లో అంతర్గత బదిలీలు

నెల్లూరు(బారకాసు): నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పలువుర్ని అంతర్గతంగా బదిలీ చేస్తూ ఉత్తర్వులను కమిషనర్ నందన్ శుక్రవారం జారీ చేశారు. ఎలక్షన్ సెల్‌లో సూపరింటెండెంట్ పద్మావతిని టౌన్‌ప్లానింగ్ విభాగ సూపరింటెండెంట్‌గా.. హెచ్‌ఓఎఫ్‌ఏ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ బాలసుబ్రహ్మణ్యాన్ని ఎలక్షన్ సెల్ విభాగానికి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా నియమించారు. సూపరింటెండెంట్ నాగేశ్వరరావు కమిషనర్ పేషీలో నియమితులయ్యారు.

సుధాకర్ ప్రసాద్ వర్ధంతి నేడు

నెల్లూరు(అర్బన్): ఉద్యోగుల శ్రేయస్సు కోసం అహర్నిశలూ శ్రమించి.. ఉద్యమ బాటలోనే ప్రాణాలర్పించి సింహపురి టైగర్‌గా పేరుతెచ్చుకున్న తోట సుధాకర్ ప్రసాద్ వర్ధంతిని శనివారం నిర్వహించనున్నామని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అల్లం పాటి పెంచలరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీవీనగర్‌లోని రెవెన్యూ భవన స్థలంలో సంస్మరణ సభను నిర్వహించనున్నామని, భారీగా తరలిరావాలని కోరారు.

వొకేషనల్ కోర్సులను సద్వినియోగం చేసుకోండి

కోవూరు: స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించేందుకు గానూ వొకేషనల్ కోర్సులను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని జీసీడీఓ మమత సూచించారు. పట్టణంలోని పచ్చిపాల రామనాథమ్మ జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు బ్యూటీషియన్ కోర్సుకు సంబంధించిన పలు ప్రాక్టికల్స్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బాలికల భవిష్యత్తు కోసం ఎస్సెస్‌ఏ ఆధ్వర్యంలో బ్యూటీషియన్, ఐటీ, బేకరీ, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని వివరించారు. విద్యార్థినులు స్వయంగా మెహందీ వేశారు. బ్యూటీషియన్ కోర్సు ఇన్‌చార్జి కొటపూరి రజని ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో..


మహాలక్ష్మి ఆలయంలో..


సీతారామస్వామి మందిరంలో..


కోదండరామపురంలోని మహాలక్ష్మి ఆలయంలో..


నరసింహకొండలో..


జయహే.. జగన్మాత

నెల్లూరు(బృందావనం): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగరంలోని అమ్మవారి ఆలయాల్లో విశేష పూజలను నిర్వహిస్తున్నారు. భక్తులు భారీగా హాజరై జగన్మాతను దర్శించుకొని తన్మయత్వం చెందుతున్నారు. రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. దేవస్థాన ప్రాంగణంలోని మీనాక్షీ సుందరేశ్వరస్వామి ఆలయంలో లలితాకుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉభయకర్తలుగా శివశ్రీరామ, శ్రీకాంత్, లక్ష్మీతనూజ, సత్యనారాయణ, రజని దంపతులు వ్యవహరించారు. చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ జంజం శ్రీనివాసరావు, ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్‌పర్సన్ ఏలూరు శిరీష తదితరులు పర్యవేక్షించారు.

⇨ స్టోన్‌హౌస్‌పేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చారు. మూలవర్లను లక్ష గాజులతో అలంకరించారు. ఉభయకర్తలుగా కోట సూర్యనారాయణ, లక్ష్మీకుమారి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ కోట గురుబ్రహ్మం, కార్యనిర్వాహక అధ్యక్షుడు శేగు షణ్ముఖరావు, నిచ్చెనమెట్ల చిరంజీవి, ఉమ్మెన జనార్దన్, ఆంజనేయులు, వేముల ప్రసాద్, మునగా వెంకటేశ్వర్లు తదితరులు పర్యవేక్షించారు.

⇨ మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా సుబ్రహ్మణ్యం ఆచారి, గౌరి, రాహుల్‌సేన్‌రెడ్డి, కవిత, కుమారస్వామిరెడ్డి, లక్ష్మి దంపతులు వ్యవహరించారు.

⇨ ఇరుకళల పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు సరస్వతిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా ప్రతాప్‌రెడ్డి, సుమన, సురేష్‌బాబు, లక్ష్మీప్రసన్న, ఎన్ లక్ష్మీప్రసన్న, రోహిత్, సంతోష్ వ్యవహరించారు. లోక్ అదాలత్ జిల్లా జడ్జి వాణి, దేవదాయ శాఖ తిరుపతి రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్‌ఆజాద్ దర్శించుకున్నారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఒట్టూరు సురేంద్రయాదవ్, ఈఓ గిరికృష్ణ తదితరులు పర్యవేక్షించారు.


వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో..

⇨ సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా వెంకటశేషారెడ్డి, డాక్టర్ ఉషారాణి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్తలు బాలాజీసింగ్, ధరమ్‌సింగ్, ఈఓ మల్లికార్జునరెడ్డి, ప్రధానార్చకుడు శ్రీనివాసులు శర్మ పర్యవేక్షించారు.

⇨ కోదండరామపురంలోని మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కాటేపల్లి వెంకటరమణయ్య, సరిత, కాకర్ల వెంకట్రావు, శ్రీలత, చలువాది బసవేశ్వరరావు, సువర్చల, చెరుకూరు రమేష్‌నాయుడు, శ్రీలక్ష్మి, శ్రీరామ్ శ్రీనివాసులు, లావణ్య వ్యవహరించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ పత్తి నరసింహం తదితరులు పర్యవేక్షించారు.

⇨ విరాట్‌నగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అమ్మవారు లలితాపరమేశ్వరీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా లేబూరు గోపీకృష్ణ ఆచారి, హారతి, రమేష్‌ఆచారి, గిరిజ దంపతులు వ్యవహరించారు.

⇨ బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. ధనలక్ష్మీ హోమం, కుంకుమ పూజ, అష్టలక్ష్మీ వైభవాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా చందలూరి నాగేంద్రరావు, లీలాకుమారి, శేషగిరిరావు, లక్ష్మీప్రభ, సుధాకర్‌రావు, వెంకటజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు.

⇨ నవాబుపేటలోని ద్రౌపదీదేవీ సమేత కృష్ణ ధర్మరాజస్వామి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పూజారి పాపారావు, నాగరాజం దంపతులు వ్యవహరించారు. సాదా నాగేంద్రకుమార్, కంచి జ్ఞానేంద్ర, ఈఓ దర్గయ్య తదితరులు పర్యవేక్షించారు.

⇨ మూలాపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి ఆలయంలో అమ్మవారు లలితా అలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా అశ్వత్థనారాయణ దంపతులు వ్యవహరించారు.

⇨ నవాబుపేట పరుచూరివారివీధిలోని కామిశెట్టివారి మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా బందారు రాధాకృష్ణశర్మ, శ్వేత దంపతులు, సుశీలమ్మ వ్యవహరించారు. నిర్వాహకులు గాదంశెట్టి గోపాల్, శ్యామల దంపతులు పర్యవేక్షించారు.

నెల్లూరు సిటీ: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదిలక్ష్మి అమ్మవారు సంతాన లక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో కొలువైన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారు కృష్ణావతారంలో దర్శనమిచ్చారు. అనంతరం అన్నమాచార్య సంకీర్తన విభావరిని అనుశ్రుతి ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఉభయకర్తలుగా చల్లా రవికుమార్, లత దంపతులు వ్యవహరించారు. ఆలయ ప్రధానార్చకుడు సాయిభరద్వాజ, ఆలయ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

వాటర్ ప్లాంట్‌పై విచారణ



నెల్లూరు(అర్బన్): నగరంలోని 25వ డివిజన్లో గల బుజబుజనెల్లూరులో 12 ఏళ్ల క్రితం కేంద్ర నిధులు రూ.నాలుగు కోట్లతో ఏర్పాటు చేసిన అతి పెద్ద మినరల్ వాటర్ ప్లాంట్‌పై విచారణను సచివాలయ సెక్రటరీ వినయ్ శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చక్కగా నడుస్తున్న ప్లాంట్‌ను మున్సిపల్ అధికారులు మూసేయడంపై సీపీఎం నేతలు, స్థానికులు కలెక్టరేట్లో అర్జీలను సమర్పిస్తున్నారు. దీంతో వాస్తవ పరిస్థితి ఏమిటనే అంశంపై ప్లాంట్ వద్దకెళ్లి విచారించి నివేదిక ఇవ్వాల్సిందిగా మున్సిపల్ అధికారులకు కలెక్టరేట్ అధికారులు సూచించారు. ఇందులో భాగంగా వినయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం రూరల్ నియోజకవర్గ కార్యదర్శి కొండా ప్రసాద్, శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి, సీఐటీయూ నేత పెంచలనరసయ్య మాట్లాడారు. ఇక్కడ ఎక్కువగా ఫ్లోరైడ్ నీరుందని, దీంతో అప్పట్లో ఎంపీల సహకారంతో కేంద్రం ద్వారా ప్లాంట్‌ను నిర్మించారని వివరించారు. 18 వేల మంది ప్రజల దాహార్తి తీరుస్తోందని, అయితే బుజబుజనెల్లూరు పంచాయతీని నగరపాలక సంస్థలో విలీనం చేశాక, స్వార్థపరులు మూయించారని ఆరోపించారు. ఇక్కడి ప్లాంట్ స్థలం, సీవేజ్ ప్లాంట్ కోసం ఏర్పాటు చేసిన సుమారు ఎకరాను కొట్టేయాలనే ఉద్దేశంతో ఇలా వ్యవహరించారని చెప్పారు. తాజాగా రెండు జనరేటర్లను అధికారులు తీసుకెళ్లారన్నారు. ప్లాంట్‌ను పునరుద్ధరించాలని కోరారు.

చదువుతోనే సమాజాభివృద్ధి


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వాణి

నెల్లూరు(అర్బన్): ప్రతి ఒక్కరూ చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వాణి పేర్కొన్నారు. దొంతాలిలోని దళితవాడలో న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించారు. రేషన్, ఆధార్, హెల్త్ కార్డులున్నాయాననే అంశాన్ని ఆమె ఆరాతీశారు. అనంతరం ఆమె మాట్లాడారు. పాఠశాలకు తమ బిడ్డలను పంపలేని స్థితిలో తల్లిదండ్రులు ఉంటే, వారిని సంక్షేమ హాస్టళ్లలో తామే చేర్పించి విద్యాబుద్ధులు చెప్పేందుకు కృషి చేస్తామని వివరించారు. ఏమైనా సమస్యలుంటే 15100 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని కోరారు. కాగా మోటార్ మరమ్మతులకు గురైందని, దీంతో తమ ప్రాంతవాసులు నీటికి ఇబ్బందులు పడుతున్నారంటూ స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో పంచాయతీ సెక్రటరీ దొరబాబుతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. రూరల్ తహసీల్దార్ కృష్ణమోహన్, వీఆర్వో సాయిశ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

యూపీహెచ్‌సీలో పోషణ్ మాసోత్సవం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని జనార్దన్‌రెడ్డి కాలనీలో గల అర్బన్ హెల్త్ సెంటర్‌లో రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రత్నమ్మ మాట్లాడారు. కార్యక్రమాన్ని అక్టోబర్ 16 వరకు నిర్వహించనున్నామని వివరించారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు మౌనిక, కల్యాణ్, సునీల్‌బాబు, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

రబీ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

నెల్లూరు రూరల్: వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ – రబీ 2025 పోస్టర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్లా, కృషి విజ్ఞాన కేంద్ర జిల్లా సమన్వయకర్త డాక్టర్ లలిత శివజ్యోతి కలెక్టరేట్లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అక్టోబర్ మూడు నుంచి 18 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహించనున్నారని, రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికలు, శాస్త్రీయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. మెరుగైన విత్తన రకాలు, సమగ్ర ఎరువు, పురుగు యాజమాన్యంపై అవగాహన కల్పించడం, ఆధునిక పద్ధతులు, నేల ఆరోగ్యం, నీటి వినియోగ సమర్థత, ప్రకృతి వ్యవసాయంపై సూచనలివ్వడం, ప్రభుత్వ పథకాలు, పంట బీమా, రుణ సౌకర్యాలు, మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించడం, రైతుల వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించడం ప్రధాన అంశాలని తెలిపారు.

పెద్దాస్పత్రిలో అన్నదానం

నెల్లూరు(అర్బన్): నగరంలోని ప్రభుత్వ పెద్దాస్పత్రిలో రోగుల సహాయకులకు అన్నదానాన్ని హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆహార బాక్సులను హాస్పిటల్ సూపరింటెండెంట్ మాధవి చేతుల మీదుగా అందజేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో హాస్పిటల్ ఏఓ కళారాణి, హెచ్‌డీఎస్ కో ఆర్డినేటర్ మడపర్తి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు మొగరాల సురేష్, దారా మల్లికార్జున, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకపోతే షాపుల జప్తు

నెల్లూరు(బారకాసు): మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దె బకాయిలను చెల్లించని వారికి నోటీసులను జారీ చేసి.. షాపులను జప్తు చేయాలని కమిషనర్ నందన్ ఆదేశించారు. పప్పులవీధిలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మిద్దెపై ఉన్న సచివాలయాలను శుక్రవారం తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సచివాలయాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, స్టేషనరీని ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం అద్దె దుకాణదారులను విచారించారు. డివిజన్ పరిధిలో నూతన కాలువ ఏర్పాటుపై పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన సమస్యపై 38వ డివిజన్లోని అరవిందనగర్‌లో పర్యటించారు.

టాయ్‌లెట్స్ బ్లాక్ ప్రారంభం

నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గల అన్నదాన స్థలంలో నిర్మించిన నూతన టాయిలెట్స్ బ్లాక్‌ను ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. దాతలుగా గడ్డం రత్నయ్య, సుజాత దంపతులు వ్యవహరించారు. కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్‌పర్సన్ ఏలూరు శిరీష తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని జగదీష్ నగర్ సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం ఉండదని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగదీష్‌నగర్, రామ్‌జీనగర్, లక్ష్మీనగర్, బ్యాంక్ కాలనీ, చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు, గౌడ హాస్టల్ సెంటర్, రామాలయం తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

అహ్మద్‌బాషాకు నివాళి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సీపీఐ సీనియర్ నేత అహ్మద్‌బాషా వర్ధంతిని నగరంలోని ఆజాద్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. పార్టీ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ అహ్మద్, జియా, షబ్బీర్, లతీఫ్ అహ్మద్, ఆసిఫ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు సంరక్షణకు చర్యలు చేపట్టాలి


మాట్లాడుతున్న సుజాత

నెల్లూరు(అర్బన్): మాతాశిశు సంరక్షణకు చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌ఓ సుజాత సూచించారు. మాతాశిశు మరణాలపై సబ్ కమిటీతో సమీక్ష సమావేశాన్ని నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో గల తన చాంబర్‌లో శుక్రవారం నిర్వహించారు. జూలై, ఆగస్ట్‌లో జిల్లాలో సంభవించిన తొమ్మిది శిశు.. ఒక మాతృ మరణంపై ఆడిట్‌ను జరిపారు. అనంతరం ఆమె మాట్లాడారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలపై కఠిన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రతి ఏఎన్‌ఎం తమ పరిధిలో గర్భిణులను గుర్తించి తక్షణమే రిజిస్టర్ చేయాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పులు జరిగేలా చూడాలని కోరారు. జేఎస్‌వై, జేఎస్కే సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన గర్భిణులు, బాలింతలకు లబ్ధి చేకూరేలా చూడాలని కోరారు. జిల్లా ఆస్పత్రుల సమన్వయాధికారి పరిమళ, ప్రభుత్వ పెద్దాస్పత్రి గైనకాలజీ విభాగాధిపతి గీతాలక్ష్మి, అనస్థీషియా ప్రొఫెసర్ విజయ్, డాక్టర్ గ్రేస్ ప్రియాంక, డీఐఓ ఉమామహేశ్వరి, చిన్నపిల్లల వైద్యనిపుణులు రామ్‌కిశోర్, సంధ్య, రమేష్, డెమో అధికారి కనకరత్నం, ఐసీడీఎస్ సీడీపీఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పరిశీలన



నెల్లూరు(బారకాసు): మైపాడు రోడ్డులో ఏర్పాటు చేయనున్న స్మార్ట్ స్ట్రీట్ పైలట్ ప్రాజెక్ట్‌ను మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్‌భరత్, కమిషనర్ నందన్ శుక్రవారం పరిశీలించారు. వివిధ అంశాలపై ఆరాతీశారు. మెప్మా పీడీ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

⇨ పేదరిక నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి.. వారిని ప్రోత్సహించాలని మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్‌భరత్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కమిషనర్ నందన్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం


ప్రతిజ్ఞ చేయిస్తున్న మోనికా స్టెఫీ తదితరులు

నెల్లూరు(అర్బన్): మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం కల్పించాలనే లక్ష్యంతో స్వస్థ నారీ.. సశక్త్ పరివార్ అభియాన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సర్వైలెన్స్ మెడికల్ ఆఫీసర్ మోనికా స్టెఫీ, జిల్లా నోడల్ ఆఫీసర్ బ్రహ్మేశ్వరనాయుడు పేర్కొన్నారు. స్వస్థ నారీ.. సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని ఆకుతోట పట్టణ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వారు పరిశీలించారు. అక్కడ మహిళలకు నిర్వహిస్తున్న కేన్సర్, గుండె, ఇతర స్క్రీనింగ్ పరీక్షలను తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో నిర్వహించే ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలను చేయించుకొని సమృద్ధి భారత్‌లో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మహిళల ఆరోగ్యం కోసం కృషి చేస్తామంటూ వైద్యులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. మెడికల్ ఆఫీసర్ సింధూర, హెల్త్ సూపర్‌వైజర్ కరుణమ్మ, సీఓ మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆదిపరాశక్తి పురస్కారాల ప్రదానం రేపు


ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో విజయదశమి సంబరాలను ఆదివారం నిర్వహించనున్నామని కేతా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుబ్బారావు పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను పురమందిర ప్రాంగణంలో శుక్రవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. మహిళలకు ఆదిపరాశక్తి పురస్కారాలను ప్రదానం చేయనున్నామని వివరించారు. వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయనున్నామని తెలిపారు. రఘురామిరెడ్డి, అంకిరెడ్డి, ప్రసాద్, కృష్ణ, నాగిశెట్టి వెంకటరమణయ్య, పోలేపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి


సంతపేట మార్కెట్‌ను పరిశీలిస్తున్న సీపీఎం నేతలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సంతపేట మార్కెట్లో గురువారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన చిరు వ్యాపారులకు రూ.రెండు లక్షల చొప్పున నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. సంతపేట మార్కెట్‌ను పార్టీ నేతలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. పార్టీ నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శివర్గ సభ్యులు నాగేశ్వరరావు, సూర్యనారాయణ, నేతలు శ్రీనివాసులు, నరసింహ, రమణారెడ్డి, అయాన్, బాబు, సురేష్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

⇨ అగ్ని ప్రమాదానికి గురైన సంతపేటలోని పాత వస్త్ర మార్కెట్‌ను సీపీఐ నేతలు పరిశీలించారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నందిపోగు రమణయ్య, నేతలు జిలానీఖాన్, లీలామోహన్, రేవంత్, లక్ష్మయ్య, అజయ్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజానికి పాటుపడాలి


మాట్లాడుతున్న పరిమళ

నెల్లూరు (టౌన్): డ్రగ్స్ రహిత సమాజానికి యువత పాటుపడాలని ఫ్యామిలీ కౌన్సెలర్ ప్రమీల పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగంతో సంభవించే దుష్పరిణామాలపై వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. డ్రగ్స్ వినియోగంతో సంభవించే ఆరోగ్య సమస్యలు తదితరాలపై అవగాహన కల్పించారు. అనంతరం డీవైఎఫ్‌ఐ నగర కార్యదర్శి నరసింహ మాట్లాడారు. నగరంలో డ్రగ్స్ వినియోగం ఇటీవలి కాలంలో ఎక్కువైందని చెప్పారు. అన్ని మండలాల్లో కౌన్సెలింగ్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రిన్సిపల్ రామారావు, జేవీవీ నేత మాదాల రాము, డీవైఎఫ్‌ఐ నేతలు తిరుపతయ్య, పద్మారావు, సురేంద్ర, శేఖర్ రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

⇨ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని బాలాజీ నగర్ ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగంతో ఏర్పడే దుష్పరిణామాలపై నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సును జేవీవీ నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్న పిల్లలు సైతం గంజాయికి అలవాటు పడుతున్నారని, ఇలాంటి వారిని స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇస్తున్నామన్నారు. పీజీ హాస్టళ్లు, కళాశాలల్లో తనిఖీలు చేస్తున్నామని వివరించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డాక్టర్ కాలేషాబాషా అవగాహన కల్పించారు. జేవీవీ జిల్లా కార్యదర్శి విజయకుమార్, ఉదయ్‌భాస్కర్, రాము, సాంస్కృతిక విభాగ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, సమతా విభాగ నేతలు విజయమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ సంతకాల సేకరణ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): కొండాయపాళెం రైల్వే గేట్ వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జిని నిర్మించాలంటూ సంతకాల సేకరణను సీపీఎం నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రెండో రోజూ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. 15 నిమిషాలకోసారి గేట్‌ను వేస్తుండటంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నేతలు ప్రసాద్, పెంచలనరసయ్య, శ్రీనివాసులు, రమణయ్య, రత్నం, రంగయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.